


రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# అధైర్యపడకండి

**ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేద్దాం**

**ఓటమిపాలైన కాంగ్రెస్ అభ్యర్థులకు ఏఎంసి వైస్‌చైర్మెన్ నారాయణ్‌రెడ్డి భరోసా**



వార్డు మెంబర్లను సన్మానిస్తున్న నారాయణ్‌రెడ్డి తదితరులు

**పెద్దేముల్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్‌గా ఓటమి చెందామని, అందుకు ఎవరు కూడా అధైర్యపడవద్దని కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ తరపున గెలిచిన వార్డు మెంబర్లు సి.రత్నయ్య, తెరువటి నర్సిములు, యం.చంద్రప్ప, అనంతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ ఓడిపోయామని ఎవరు కూడా నిరుత్సాహ పడరాదని, ఓటమి గెలుపుకు నాంది అని అన్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తామని అన్నారు.
అందరం కలిసి కట్టుగా ఉండి రాబోయే జడ్‌పిటిసి, యంపిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు కంకణబద్దులై ఉండాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మంబాపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు మైపూస్, గోపాలక్రిష్ణ దేవాలయ కమిటి అధ్యక్షులు ముదిని రాములు, మాజీ సర్పం చ్‌లు పి.ప్రకాశం, బోయిని నారాయణ, ఆర్.శ్రావన్, నాయకులు రాధక్రిష్ణరెడ్డి, డి.సుధాకర్‌రావు, హర్షవర్ధన్‌రెడ్డి, నాగేందర్, ఇబ్రాహీం, రాజవర్ధన్‌రెడ్డి, దస్థప్ప, పీటర్ యాదప్ప, మౌలానా, తాడి అంజి, ద్యావరి శివారెడ్డి, తలారి రాములు, తెరువటి నర్సి ములు, సి.వెంకటయ్య, కుమ్మరి రవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్రపతి ఆగమనం

## ద్రౌపది ముర్ము రాకకు బొల్లారంలో అన్ని ఏర్పాట్లు పూర్తి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 16, ప్రభాతవార్త :** భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము శీతాకాల విడిది కోసం 17న బొల్లారం రాష్ట్రపతి నిలయానికి (నగరానికి) విచ్చేస్తున్నందున మేడ్చల్ జిల్లా పరిధిలోని హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు ప్రత్యేక విమానంలో ఆమె చేరుకుంటున్నందున మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. మంగళవారం మేడ్చల్ జిల్లాలోని హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో విచ్చేస్తున్నందున ఆయన సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లా సంబంధిత అధికారులు అందరు అప్రమత్తంగా ఉండి ఏర్పాట్లు చూడాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఈ నెల 17న సాయంత్రం 4.25గంటలకు హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు రానున్నందున ముందస్తు జాగ్రత్తలు చేపట్టేందుకు అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగ ఉండాలని సూచించారు. హకీంపేట్ ఎయిర్‌పోర్టు ఏర్పాట్ల కోసం కీసర ఆర్డీఓ నోడల్ అధికారిగ నియమించినట్లు ఆయన ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండ పర్యటన సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ ఎయిర్‌పోర్టులో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆధ్వర్యంలో మొక్కలు,ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలని, రాష్ట్రపతి నిలయానికి వెళ్లె రోడ్డు రూట్‌లో రోడ్లుకు ఇరువైపుల అందమైన మొక్కలను ఉంచాలని అన్నారు. అయితే రాష్ట్రపతికి స్వాగతం పలకటానికి రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రముఖులకు సిట్టింగ్ అతిథ్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎయిర్‌పోర్టుతో పాటు ఆయా ప్రాంతాల్లో శానిటేషన్, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని తూంకుంట మున్సిపల్ కమిషనర్‌కు కలెక్టర్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుంచి అధికారులు, సిబ్బందితో పాటు మందులు, మెడికల్ కిట్స్

మిగతా 2లో



మేడ్చల్ జిల్లాలోని హకీంపేట్ ఎయిర్‌పోర్టులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

# రంగనాధుడి ఆలయ నిధుల లెక్కతేల్చండి

**- భక్తుల విరాళాలు ఇష్టానుసారం ఖర్చు చేశారు**
**- కమిటీ సభ్యులపై దేవాదాయశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు**

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** పోచారం సర్కిల్ యంనంపేట్‌లోని శ్రీ రంగనాథ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తుల మనోభావాలు ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహారించడాన్ని తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ దేవాదాయ కమిషనర్‌కు మంగళవారం గ్రామస్తులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్, డైరక్టర్లు ఆలయ అభివృద్ధి కొరకు కృషి చేయకుండా విరాళాలు సేకరించి జమఖర్చులు చూపకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహారిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి విషయంలో ఆలయ ఈవో సిబ్బందితో కలిసి పనిచేయకుండా సిబ్బందిని ఎదో విధంగా ఇబ్బందులకు గురిచేసి దేవాలయ అభివృద్ధితో పాటు భక్తుల మనోభావాలు దెబ్బతిసే విధంగా వ్యవహారిస్తున్నారని పేర్కొన్నారు. ఇటు అధికారులు, అటు గ్రామస్తుల సఖ్యతతో పాటు భక్తుల మనోభావాలకు అనుగుణంగా వ్యవహారించాల్సిన కమిటీ సభ్యులు తమ ఇష్టానుసారం వ్యవహారిస్తూ ఆలయ పరువు ప్రతిష్టాలకు భంగం కల్గిస్తున్న కమిటీ సభ్యులు దేవాదాయ కమిషనర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పత్తెపు పాండురాజు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

**ఆరోపణల్లో వాస్తవం లేదు**

యంనంపేట్‌లోని శ్రీ రంగనాథ వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ నర్రీ శ్రీశైలం తెలిపారు. గ్రామస్తులు కొందరు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. ఆలయ ఈవో, సంబంధిత అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహారించడాన్ని వ్యతిరేకించడంతోనే కొందరు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో న్యాయపరంగా వ్యవహారిస్తాం తప్పితే ఎక్కడా ఆలయ కమిటీ సభ్యులు తప్పుచేయలేదని వివరణ ఇచ్చారు.

# సర్పంచ్ గారికి సవాలక్ష సవాళ్లు





పంచాయతీ భవనాన్ని ముస్తాబు చేస్తున్న దృశ్యం

పంచాయతీల్లో కొత్త పాలకవర్గాలు మరి కొద్ది రోజుల్లో కొలువుదీరబోతున్నాయి. ఎట్టకేలకు 22 నెలల అనంతరం జరిగిన పల్లె పోరులో వివిధ పార్టీల మద్దతుదారులు సర్వశక్తులు ఒడ్డి స్థానిక సంస్థలపై పాగా వేశారు. వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో ఓటర్ల ఆదరణను చూరగొన్న సర్పంచులు, వార్డు సభ్యులు ఈనెల 20న పట్టాభిషేకం చేయబోతున్నారు. అనేక కష్ట నష్టాలను ఎదుర్కొని తమ నాయకుడిని అందలం ఎక్కించటానికి పల్లకీలు మోసిన కార్యకర్తలు, అనుచరగణం అంతా సంబురాల సన్నాహాల్లో తలమునకలై ఉంది. అయితే పలు చోట్ల గత పాలకుల అలక్ష్యం, నిధుల కొరత, అధికారుల ఉదాసీనత కారణంగా పాలన గాడి తప్పింది. తాము ఎదుర్కొంటున్న కష్టాలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక, చెప్పినా విని నాథుడు లేక ప్రజలు విసిగి వేసారిపోయారు. ఈ నేపథ్యంలో ప్రజా సేవే తమ ధ్యేయం.. ఆదరిస్తే ఐదేళ్లు గ్రామాభివృద్ధి కోసం పాటుపడతాం అంటూ ఇంటింటికి వచ్చి వాగ్దానాల వర్షం కురిపించిన అభ్యర్థులకు ఓటర్లు తమదైన శైలిలో తీర్పు ఇచ్చారు. తమ నమ్మకాన్ని వమ్ము చేసిన వారికి మరో ఛాన్స్ ఇచ్చేది లేదని స్థానికులు తేల్చిచెబుతున్నారు. ఈ నేపథ్యంలో పలుచోట్ల ప్రజలను పట్టి పీడిస్తున్న పరిస్థితులు... నూతన పాలకవర్గాలకు సవాళ్లు విసురుతున్న స్థానిక స్థితిగతులపై 'వార్త' ఫోకస్ పెట్టింది. తమ తలరాతలు మారుస్తారని కొండంత ఆశతో అవకాశం ఇచ్చిన ప్రజా ప్రతినిధులు ప్రజల నమ్మకాన్ని ఎంతవరకూ నిలబెట్టుకుంటారో చూడాలి.

- ప్రభాతవార్త, శంషాబాద్

2

**20న పట్టాభిషేకానికి సిద్ధమవుతున్న పాలకవర్గాలు - స్వాగతం పలుకుతున్న ప్రజా సమస్యలు**
**22 నెలలుగా గాడితప్పిన స్పెషల్ అధికారుల పాలన - కనీస మౌలిక వసతులకూ దిక్కులేని పల్లెలు**
**20 రోజులుగా ఓటర్ల ప్రసన్నానికి నేతల చిత్ర విచిత్రాలు - ఆదరిస్తే అండగా ఉంటామని వరాల జల్లు**
**నమ్మకాన్ని వమ్ము చేస్తే మరో ఛాన్స్ ఉండదని స్థానికుల స్పష్టీకరణ**



అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న బిజెపి నాయకులు

# తూంకుంట డివిజన్‌ను శామీర్‌పేటగా పేరు మార్చాలి

**బిజెపి నేతల డిమాండ్**

శామీర్‌పేట, డిసెంబరు 16, ప్రభాతవార్త : జిహెచ్‌ఎంసి తూంకుంట డివిజన్‌ను శామీర్‌పేట డివిజన్‌గా మార్చాలంటూ శామీర్‌పేట బిజెపి నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని వారు అందజేశారు. మంగళవారం శామీర్‌పేట నుంచి జిల్లా కలెక్టరేట్‌కు వారు వెళ్లి వినతిపత్రాన్ని అందజేసి తూంకుంట డివిజన్‌కు బదులుగా శామీర్‌పేట డివిజన్‌గా పేరు మార్చాలని వారు కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. శామీర్‌పేటకు చరిత్ర ఉందని పూర్వ ఉమ్మడి మండలంగా ఉందని అన్నారు. శామీర్‌పేట మండల కేంద్రంలో శామీర్‌పేట పెద్ద చెరువు, కట్టమైసమ్మ ఆలయం, మండల తహసీల్దార్ ఆఫీస్, సామాజిక ఆరోగ్యకేంద్రం, పోలీస్‌స్టేషన్, సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్, ఆర్టీసి బస్టాండ్, ఐటిఐ కాలేజ్, గురుకుల స్కూల్స్ ఉన్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం స్పందించి జిహెచ్‌ఎంసి శామీర్‌పేట డివిజన్‌గా మార్చాలని వారు కోరారు. శామీర్‌పేట ఉమ్మడి మండలంలో ఉన్న అలియాబాద్, మూడుచింతలపల్లిలు కొత్త మున్సిపాల్టీలు అయినట్లు తెలిపారు. శామీర్‌పేటకు ప్రత్యేక గుర్తింపు ఉన్నందున డివిజన్‌గా శామీర్‌పేటను గుర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెవైఎం నాయకులు బోయిని శివ, మండల బిజెపి ఉపాధ్యక్షులు దేశం పవన్‌గౌడ్,బిజెపి నాయకులు వంగ రవికిరణ్‌రెడ్డి, యాస్కి ప్రవీణ్‌గౌడ్, దుర్గాప్రసాద్, కార్తీక్‌రెడ్డి, అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గెలిచి.. రచ్చ చేసి

**ఓడిన మహిళా అభ్యర్థిపై సర్పంచ్ భర్త దాడి**
**ఇంటి ముందు టపాసులతో హంగామా**
**కేసు నమోదు చేసిన పోలీసులు**

**మొయినాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని అప్పరెడ్డిగూడ గ్రామంలో ఎన్నికల వివాదం మితిమీరి పోయింది. అప్పరెడ్డిగూడ సర్పంచ్ ఎన్నికల్లో కుప్పే పద్మ, వల్లూరి లక్ష్మి పోటిచేశారు. స్వల్ప మోజారిటితో కుప్పే పద్మ లక్ష్మిపై గెలుపొందారు. తాను ఇంట్లో ఉండగా పద్మ భర్త అశోక్ గౌడ్ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ, తన ఇంటి ముందు పెద్ద ఎత్తున బానసంచాలు పేల్చారని, తమను గాయపరిచారని, అవమానిస్తు దుర్భా షలాడారని లక్ష్మి ఆరోపించారు. పెద్దఎత్తున టపాసులు పేల్చడంతో తమ చీరలపై పడి గాయాలపాలయ్యామని తెలిపారు. లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

**సర్పంచ్ అభ్యర్థిపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి**

**దోమ :** సర్పంచ్‌గా పోటి చేస్తున్న వ్యక్తిపై దాడి జరిగిన సంఘటన మండల పరిదిలోని రాకొండ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. రాకొండ గ్రామానికి చెందిన బండి అర్జున్ గ్రామములో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా పోటి పడ్డాడు. అర్జున్‌తో

మిగతా 2లో

# ఆఖరి విడతకు అంతా సిద్ధం

**నేడు 163 పంచాయతీలలో పోలింగ్**
**బరిలో 559 మంది సర్పంచ్ అభ్యర్థులు**
**విధులలో 4,977 మంది పోలింగ్ అధికారులు**
**అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రత కట్టుదిట్టం**

**రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మూడో విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసింది. బుధవారం జరగనున్న ఈ పోలింగ్ ప్రక్రియను ఎటువంటి అవాంతరాలు లేకుండా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. మంచాల మండలంలోని ధన్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏర్పటు చేసిన డిస్ట్రిబ్యూషన్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించినట్లు స్పష్టం చేశారు. ఈ విడతలో జరుగుతున్న ఎన్నికల్లో పోటీ తీవ్రస్థాయిలో నెలకొంది. జిల్లాలో చివరి విడుతలో 163 సర్పంచ్ స్థానాలకు 559 మంది అభ్యర్థులు బరిలో నిలవగా, 1,448 వార్డు సభ్యుల స్థానాలకు 4,091 మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. నామినేషన్ల పరిశీలన మరియు ఉపసంహరణ అనంతరం ఖరారైన తుదిజాబితా ప్రకారం అభ్యర్థులు ప్రచారాన్ని ముగించుకుని ఫలితాలపై ఆశలు పెట్టుకున్నారు. జిల్లాలో ఇప్పటికే 10 సర్పంచ్,142 వార్డు సభ్యులు ఏకగ్రీవం అయ్యాయి. గ్రామీణ ప్రాంతాలల్లో జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమే కాబట్టి, అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ సాఫీగా సాగేందుకు అవసరమైన సామాగ్రిని జిల్లా యంత్రాంగం ఇప్పటికే సిద్ధం చేసింది. ఎన్నికల విధుల్లో పాల్గొనడానికి 4,977 మంది పోలింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులను నియమించారు. ఓటింగ్ ప్రక్రియ కోసం బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసి, వాటిని ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు పూర్తి చేశారు. సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై తగిన శిక్షణ అందించి,విధులలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసులు మరియు ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా అదనపు భద్రతా బలగాలను మోహరించారు. పారదర్శకత కోసం ఈ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు సాంకేతిక ఏర్పాట్లు చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలని కలెక్టర్ సూచించారు.





మహేందర్‌రెడ్డిని సత్కరిస్తున్న సర్పంచ్ హేమలత భర్త లాల్‌రెడ్డి

# గ్రామాభివృద్ధికి నిరంతరం కృషిచేయాలి

**ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి**

**పెద్దేముల్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఇటివల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్‌లు గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషిచేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామ సర్పంచ్ హేమలత భర్త పి.లాల్‌రెడ్డి హైద్రాబాద్‌లో పట్నం మహేందర్‌రెడ్డి నివాసంలో ఆయనను

మిగతా 2లో

# షాద్‌నగర్ అసెంబ్లీ టికెట్ అంజన్నకే

**అప్పుడూ ఇప్పుడూ.. ఎప్పుడూ.. ఆయనే మీ నాయకుడు**
**అలాంటి మంచి వ్యక్తి తెలంగాణలోనే లేడు**
**ఈసారైనా ఐక్యంగా గెలిపించుకు రండి**
**బిఆర్ఎస్ శ్రేణులకు కెటిఆర్ స్పష్టీకరణ**



బిఆర్ఎస్ సర్పంచులను అభినందిస్తున్న కెటిఆర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ ఎంపిపి రవీందర్ యాదవ్

**షాద్‌నగర్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** షాద్‌నగర్‌లో పార్టీ పుట్టినప్పటి నుంచి పార్టీలోనే ఉన్నాడు.. పార్టీని వెక్కిరించే రోజుల్లో జడ్పిటిసిగా గెలిచాడు.. ఉద్యమాలలో ప్రాణం పెట్టి పోరాడాడు.. ఎమ్మెల్యేగా రెండుసార్లు ఘనవిజయాలు సాధించాడు.. ఎప్పటికీ అంజన్నే మీ నాయకుడు.. అంజన్న వెంట ఉండండి.. ఐక్యంగా పోరాడండి.. అంటూ మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. టిఆర్ఎస్ తరఫున గెలిచిన 65 మంది సర్పంచులతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఆయన కుమారుడు మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్‌లు రాజధానికి వెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంజయ్య యాదవ్ తనకు తండ్రితో సమానమని అన్నారు. రాష్ట్రంలోనే అంజయ్య యాదవ్ లాంటి మంచి వ్యక్తి లేడని కొనియాడారు. చీమకు కూడా హాని చేయని అలాంటి వ్యక్తి ఎదుటి వాళ్లపై అక్రమ కేసులు పెట్టడం కానీ, అవినీతికి పాల్పడడం గాని, తప్పుడు మాటలు మాట్లాడడం కానీ చేయలేదని అన్నారు. ఆయనను చాలా దగ్గర నుంచి చూసానని చాలా గొప్ప వ్యక్తిత్వం అని ప్రశంసించారు. నియోజకవర్గాన్ని గత 10 ఏళ్లలో ఎంతగానో అభివృద్ధి చేశారని అన్నారు. ప్రభుత్వ పథకాలు అన్నిటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి అర్హులందరికీ అందేలా కృషి చేశారని పేర్కొన్నారు. అతని నోటి వెంట ఒక పొల్లు మాట కూడా రాదని, ఇంత మంచి మనిషి ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు తెలంగాణలో కూడా వెతికినా దొరకడని కేటీఆర్ ప్రశంసించడం విశేషం. అలాంటి వ్యక్తి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడానికి కారణం కేవలం పార్టీలో నాయకుల మధ్య ఐక్యత లేకపోవడమేనని తెలిపారు. ఇకనైనా ఐక్యతగా పనిచేసే రాబోయే ఎన్నికల్లో అంజయ్య యాదవ్‌ను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో ఆయన ఆధ్వర్యంలోనే గులాబీ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. ఇలా అనేశాడు ఏంటి..? మాజీ మంత్రి కేటీఆర్ వాఖ్యలు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వర్గంలో కలకలం రేపుతున్నాయి.
ఇటీవల సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మధ్య జరిగిన వివాదం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో అంజయ్య యాదవ్ పై ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నేరుగా విరుచుకు పడడం కూడా మనం చూశాం. ఒకవైపు రానున్న కాలంలో ఎమ్మెల్యేగా టికెట్ పొందేది ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాత్రమేనని ఆయన వర్గం ప్రచారం చేసుకుంటుంది. అలాంటి దశలో మాజీ మంత్రి కేటీఆర్ అంజయ్యయాదవ్ గురించి ఇలా మాట్లాడటం, ఆయనే నియోజకవర్గ నాయకుడని ప్రకటించడం అవతలి వర్గాల్లో కలకలం రేపుతుంది. అయితే అంజయ్యయాదవ్‌ని పొగుడుతున్నంతసేపు అక్కడున్న సర్పంచులు, నాయకులు హర్షద్వానాలు వ్యక్తం చేయడం విశేషం. ప్రస్తుతం కేటీఆర్ చేసిన సంచలన వ్యాఖ్యలు ఒక వర్గం గుండెల్లో గుబులు రేపుతున్నాయి అనడంలో ఇలాంటి సందేహం లేదు. ప్రస్తుతం రాజకీయంగా ఇది చర్చనీయాంశంగా మారుతోంది.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న డిసిసి చీఫ్ వజ్రేశ్‌యాదవ్

# జనాభా దామాషా ప్రకారం వార్డుల విభజన

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 16, ప్రభాతవార్త :** జవహర్‌నగర్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరిని కలిసి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్ వినతిపత్రాన్ని అందజేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ సమస్యలపై స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలెక్టరేట్‌కు విచ్చేసి వినతిపత్రాన్ని ఆయన కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ జవహర్‌నగర్ సుమారు 200కాలనీలతో విస్తరించి ఉందని దీన్ని మినీ భారతదేశంగ పిలవబడుతుందన్నారు. దీనిలో వివిధ రాష్ట్రాల, వివిధ జిల్లాలకు చెందిన ప్రజలు నివసిస్తున్నారని అన్నారు. గత 30సంవత్సరాల నుంచి ప్రజలు నివసిస్తున్నారని, అయితే పాత ఇండ్ల స్థానంలో నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు పాత ఇంటి స్థానంలో పక్కా ఇళ్లు నిర్మించుకోవటానికి అనుమతులు మంజూరు చేయటం లేదన్నారు. గత ప్రభుత్వం జిఓ 58,59 జిఓ ద్వారా వచ్చిన పట్టాలు ఇపుడు నూతనంగ ఇండ్లు నిర్మించుకోవటానికి అనుమతులు ఇవ్వకపోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన వివరించారు. మిగిలిన ఖాళీ స్థలాల అంశం న్యాయస్థానంలో ఉన్నందున ఒపెన్ జిమ్, మార్కెట్, క్రీడాప్రాంగణం లాంటివి పెండింగ్‌లో ఉండటంతో పనులు జరగకపోవటంతో ఖాళీ స్థలాలను కొందరు ప్రైవేట్ వ్యక్తులు కబ్జాలు చేయాలని చూస్తున్నారని కలెక్టర్‌కు జవహర్ నగర్ సమస్యలను వివరించినట్లు కలెక్టర్ సానుకూలంగ స్పందించి త్వరలోనే సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. దీనిలో ఆయన వెంట జవహర్‌నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌యాదవ్, మాజీ మేయర్ శాంతికోటేశ్‌గౌడ్, మాజీడిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.
గ్రేటర్ పరిధిలో నగర శివారు మున్సిపాల్టీల విలీనం సరైందేనని, అయితే అభివృద్ధి ప్రక్రియ సుస్థిరంగ కొనసాగాలంటే వార్డుల విభజన శాస్త్రీయ పద్దతిలో నిర్వహించటం అవసరమని డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలు, భౌగోళిక పరిస్థితితులు, అభివృద్ధి సదుపాయాలపై దృష్టి సారించి వార్డుల పునర్విభజన జరిగితే నగర అభివృద్ధి సమగ్రమవుతుందన్నారు. మేడ్చల్ జిల్లాలోని వివిధ

మిగతా 2లో

# సర్పంచ్‌గారికి సవాలక్ష సవాళ్లు



అధ్వానంగా ఉన్న పెదశాపూర్ తండా రహదారి

**శంషాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** గ్రామాల్లో సర్పంచులు ఒడ్డి స్థానిక సంస్థలపై పాగా వేసిన సర్పంచులు, వార్డు సభ్యులకు పలు చోట్ల సమస్యల సవాళ్లు విసురుతున్నాయి. శంషాబాద్ మండలంలోని 21 పంచాయతీలు ఉండగా అందులో మూడు మేజర్, 11 చిన్న పంచాయతీలు, ఏడు తండాలు ఉన్నాయి.

**మేజర్ పంచాయతీల్లోనూ సమస్యల బేజార్!**

శంషాబాద్ మండలంలో మేజర్ పంచాయతీలు పాలమాకుల, నర్కోడ, పెద్ద షాపూర్.

**పాలమాకుల పాట్లు ఇవీ..**

మండలంలోని మేజర్ పంచా యతీలలో అతి పెద గ్రామం. హైదరా బాద్-బెంగళూరు జాతీయ రహదారికి ఆనుకొని ఉంటుంది. ఇక్కడ ఉన్నత పాఠశాలలో కనీస వసతులు లేవు. సరైన టాయిలెట్స్ లేవు. ప్రహరీ గోడలేదు. పదవ తరగతి పరీక్షా కేంద్రం లేక పోవడంతో బయట గ్రామాలకు వెళ్లి విద్యార్థులు పరీక్షలు రాయాల్సి వస్తోంది. గ్రామంలో అద నంగా మరో శ్మశాన వాటిక అవసరం. ప్రధాన రహదారిపై వారపు సంతతో పాటు నిత్యం కూరగాయల దుకాణాలు, ఇతర చిరు వ్యాపారులు కొలువుదీరడంతో రహదారి ఇరుకుగా మారింది. వీరికోసం ప్రత్యేకంగా మార్కెట్ స్థలం సమకూర్చాల్సిన అవసరం ఉంది. శివారులో ఉన్న అతిపెద్ద మైసమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే పంచాయతీకి ఆదాయం పెరగటంతోపాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

**అభివృద్ధిలో పూర్.. పెద్ద షాపూర్**

పెద్ద షాపూర్ పంచాయతీ పరిధిలో అనుబంధంగా ఉన్న బురుజు గడ్డ తండాలో వీధి దీపాలు వెలగవు. సరైన రోడ్లు లేవు. తాగు నీరు రాదు. మురుగునీరు పోదు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు, కరెంట్ సదుపాయాలు పూర్తిగా అందటం లేదు. డ్వాక్రా సభ్యులకు, అంగన్వాడీ చిన్నారులకు సొంత భవనాలు లేవు. మండల కేంద్రం చేయాలన్న ప్రతిపాదన ఉన్నా ఆచరణలో ముందడుగు పడటం లేదు.

**నర్కోడ గోడు వినేదెవరు?**

నర్కోడ గ్రామంలో ప్రధాన రహదారి ఇరుకుగా ఉంది. డ్రైనేజీ, విద్యుత్ దీపాలు లేవు. యువతకు క్రీడా మైదానం లేదు. గ్రంథాలయమూ లేదు. రేషన్ కార్డులు, పింఛన్లు, సిసి రోడ్లు వంటి సదుపాయాలు లేవు. శంషాబాద్ దొడ్డినర్కోడ వరకు ఆర్ అండ్ బి రోడ్డు డబుల్ లైన్ విస్తరణ చేస్తే గాని పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారమవ్వదు. మంచినీటి కోసం పైలట్ ప్రాజెక్టు కావాలని గ్రామస్తుల చిరకాల వాంఛ.

**చిన్న పంచాయతీలకు అన్నీ చింతలే..**

**కవ్వ గూడ:** సుమారు రెండు వేల జనాభా ఉండే చిన్న పంచాయతీ. ఇక్కడ తాగునీరు, మురుగునీరు, కరెంటు, వీధి దీపాలు, అంతర్గత రోడ్ల సమస్యలు వేధిస్తున్నాయి. ఇరుకూరు అన్న భవనంలోనే పంచాయతీ పాలన సాగుతోంది. నర్కోడ -కవగూడ ప్రధాన రోడ్డును శాస్త్ర ప్రాతిపదికన అభివృద్ధి చేయాలి. నాగిరెడ్డిగూడా-కవగుడ మధ్యన ఇమేజ్ సాగర్ వాగుపై వంతెన నిర్మాణం పూర్తయితే అతితక్కువ సమయంలో మొయినాబాద్ వెళ్లేందుకు మార్గము సుగమం అవుతుంది.

**చౌదర్‌గూడా:** సుమారు 1800 జనాభా. ఇక్కడ కూడా మౌలిక సదుపాయాలు లేవు. గ్రామ పంచాయతీ భవనము సరిగా లేదు. వీధి దీపాలు లేవు. అంతర్గత రోడ్ల నిర్మాణాల ఆలస్యం అవుతోంది. రహదారులు, పాఠశాల భవనం అస్తవ్యస్తంగానే ఉన్నాయి.

**నానాజీపూర్:** సుమారు రెండు వేల జనాభా ఉండే శివారు పంచాయతీ నానాజీపూర్. నిధుల కొరత వేధిస్తోంది. గత పాలకుల అవగాహన లోపం, నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఇక్కడ కూడా వీధి దీపాలు లేవు. తాగునీరు, మురుగునీరు సమస్యలు ప్రధానం. వర్షం వస్తే ఇళ్లల్లోకి వరద నీరు చేరుతుంది. అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. డ్వాక్రా, అంగన్వాడి భవనాల కొరత ఉంది. యువతకు ఉపాధి అవకాశాలు లేవు. ఇవే కాక... రామంజాపూర్, పిల్లను గూడ, బోటి గూడ, మల్కారం ,సుల్తాన్ పల్లి వంటి అనేక మౌలిక సదుపాయాల సమస్యలను కొట్టుమిట్టాడుతున్నాయి.

**తండా వాసుల బతుకులు బాగుపడేనా?**

పెద్దతుప్ర తండా, మదనపల్లి పాత తండా, పెద్ద షాపూర్ తండా, మదనపల్లి కొత్త తండా, అల్లికోల్ తండాలో పుట్టెడు సమస్యలు కోకొల్లలు. పెద్ద షాపూర్ తండాలో సుమారు రెండువేల జనాభా ఉంటుంది. ఇక్కడ పేద మధ్య తరగతి కుటుంబాలే అధికం. ఉపాధి అవకాశాలు ఏమీ లేవు. ఎక్కువ శాతం వ్యవసాయ కూలీలే. వీధి దీపాలు, అంతర్గత రోడ్ల అధ్వాన్నం. పంచాయతీ భవనం లేదు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేదు. రేషన్ కార్డులు, పింఛన్ల సమస్యలు ఉన్నాయి. పెదతుప్ర తండాలో సుమారు రెండు వేల జనాభా ఉంటుంది. మండలంలోని శివారు తండా ఇది. ఇక్కడ అంతా నిరుపేద సన్నకారు రైతులే. అంతర్గత రోడ్లు సరిగా లేవు. విద్యుత్ వైర్లు ఇళ్ల పైనుంచే వేలాడుతూ కనిపిస్తాయి. వీధి దీపాలు లేవు. గ్రామపంచాయతీ భవనం లేదు.

**ప్రమాణోత్సవ వేళకు పంచాయతీ భవనాల ముస్తాబు**

ఈనెల 20న శంషాబాద్ మండలంలోని 21 పంచాయతీలకు ప్రమాణస్వీకార ఉత్సవాలు చేయటానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. పంచాయతీ భవనాలకు కొత్త రంగులు వేసి ముస్తాబు చేస్తున్నారు. కొన్ని చోట్ల కొత్త ఫర్నిచర్ సమకూర్చుకుంటున్నారు.



పెద్ద షాపూర్‌లో అలంకారప్రాయంగా ఉన్న విద్యుత్ స్తంభాలు

**ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**
**– కట్కూరి కోటేశ్వర్ గౌడ్, పాలమాకుల సర్పంచ్**



పాలమకుల సర్వతో అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా. గ్రామంలో మౌలిక సదుపాయాలు కొరత తీర్చేందుకు నా వంతు కృషి చేయడం తప్పనిసరి. ప్రధానంగా మార్కెట్ ఏర్పాటు, జిపి భవనము, పింఛన్లు , రేషన్ కార్డులు, పాఠశాల ప్రహరీ నిర్మాణం త్వరలో పరిష్కారం చేస్తాం. ప్రభుత్వం నుంచి సరియైన నిధులు తెచ్చి పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తుల కృషి చేస్తా.

**మండల కేంద్రం ఏర్పాటుకు కృషి**
**-దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్, పెద్ద షాపూర్ సర్పంచ్**



గ్రామంలో మౌలిక సదుపాయాల కొరత చాలా ఉంది. ప్రధానంగా అన్ని వసతులు కలిగినటువంటి పెద్ద షాపూర్ మండల కేంద్రంగా చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తా.

ప్రభుత్వ ప్రతిపాదనను అమలు చేసేందుకు అన్ని విధాల ప్రయత్నిస్తా. వీధి దీపాలు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తాం.

**పారదర్శకమైన పాలన అందిస్తా**
**– గడ్డం శేఖర్ యాదవ్, నర్కోడ సర్పంచ్**



పారదర్శకమైన పాలనందిస్తూ నరికోడ పంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే నా జీవిత లక్ష్యం. ప్రధానంగా తాగునీటి శాశ్వత పరిష్కారానికి పైలట్ ప్రాజెక్టుగా తీసుకుంటాను. వీధి దీపాలు, అంతర్గత రోడ్ల అభివృద్ధి డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తాను. యువత మహిళాభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తా.

**గ్రామ అభివృద్ధే లక్ష్యం**
**– మైలారం సురేఖ, నానాజీపూర్ సర్పంచ్**



గ్రామంలో ప్రధానంగా వీధి దీపాలు, అంతర్గత రోడ్లు, వరదనీటి సమస్య, మురుగునీరు సమస్యలపై దృష్టి పెడతా. యుద్ధ ప్రాతిపదికన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.

**అభివృద్ధిలో వెనకడుగు వేయం**
**ఇందిరమ్మ, కవ్వ గూడ సర్పంచ్**



పంచాయతీకి నిధుల కొరత ఉన్నప్పటికీ అభివృద్ధిలో వెనకడుగు వేయం. ప్రధాన సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తాం.



**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా**
**లక్ష్మి ్మ, చౌదర్ గూడా సర్పంచ్**

ప్రజలు మాపై పెట్టుకున్న నివము చేయకుండా ఆహార్నిశలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం.

**తండా వాసుల బతుకులు బాగుచేస్తా**
**రవి నాయక్, పెద్ద షాపూర్ తండా సర్పంచ్**



.. మా తండాను అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే నా జీవిత లక్ష్యం. ప్రజలు నాకు ఇచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాను. గ్రామాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్దుతా.

**సమిష్టిగా పనిచేస్తాం**
**బిక్య నాయక్, పెదతుప్ర తండా**

ప్రజలు ఎంతో నమ్మకంతో



తనకు సర్పంచ్‌గా అయ్యేందుకు సదా అవకాశమిచ్చారు. వారిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాను. సమిష్టి కృషితో సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తాను.

హామీలు నెరవేర్చాలి

ఎన్నికల్లో ఓట్ల కోసం తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల అనంతరం మళ్లీ మొఖం కూడా చూపించని ప్రజాప్రతినిధులు ఉన్నారని.. ఈసారి అలా చేస్తే కుదరదని స్పష్టం చేశారు.



చింతకుంట తండా పంచాయతీ సర్పంచ్‌ని సత్కరిస్తున్న కేటీఆర్

## మేలు చేసిన వారిని జనం మర్చిపోరు
### టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**జిల్లేడుచౌదరి గూడెం, డిసెంబరు 16, ప్రభాతవార్త :** నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం జిల్లేడు చౌదరిగూడ మండలంలోని చింతకుంట తండా గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన దేవి రామ్ చరణ్‌లు కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు. నూతన సర్పంచులు గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తే వారిని ప్రజలు ఎల్లప్పుడూ గుర్తించుకుంటారని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో గ్రామాలు ఎంత అభివృద్ధి చెందాయని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లోప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకపోతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ

## ఫరూక్‌నగర్ ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అభినందన

**షాద్‌నగర్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** ఫరూక్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన బుగ్గ క్రిష్ణ, ఉప సర్పంచ్ లక్ష్మి ్మ రాము, కడియాల కుంట గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన మూడవత్ రాజు నాయక్ చౌహన్, ఉప సర్పంచ్ తౌసింగ్, వార్డు సభ్యుల మమతా శ్రీనివాస్, నిహారిక మహేష్, బెరుమాలి రమేష్, కొత్తపేట చందు, డిజె ప్రవీణ్, కుమ్మరి మహేష్, మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణ, అనుమరి రాజు, కడియాలకుంట వార్డు సభ్యులు రవీందర్ నాయక్, థౌసింగ్, గోపి, నీలా జ్యోతి, దేవి, ప్రియాంక, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, మాజీ వర్డ్ నెంబర్ చందులాల్, నినావత్ శంకర్ నాయక్ మరియు బీఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహా పడిపూజ

**షాద్‌నగర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో శివ మారుతి గీత అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు శ్రీశ్రీశ్రీ గురుబ్రహ్మ కీర్తిశేషులు సతీషన్ నాయర్ గురుస్వామి ఆశీస్సులతో వారి కుమారుడు గిరీష్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు. పడివందనం లక్కీ డ్రాలో గెలుపొందిన మధురపురం గ్రామానికి చెందిన ఆర్ఐ మల్కయ్య గారి వెంకట్ రెడ్డి పడివందనాన్ని వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు , మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, ఆలయ కమిటీ సభ్యులు, దాస కృషయ్య, ఈగ వెంకట్రాంరెడ్డి, చేగూరు వేణుగోపాల్ స్వామి, దండు శరత్ బాబు, మోముల బసప్ప, శ్రీకాంత్, స్వామి, కూచూరి ప్రవీణ్ ప్రతాప్ రెడ్డి, స్వామి, బొజ్జం ముత్యాల్ యాదవ్, రఘుమారెడ్డి, అందే మోహన్ ముదిరాజ్, మార్గం రాజేష్,ప్రవీణ్ గౌడ్, సాయి వంశీ, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.



## రిటైర్డ్ ఉద్యోగులకు నేడు ఉచిత వైద్య శిబిరం

**షాద్‌నగర్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** పెన్షనర్స్ డేను పురస్కరించుకొని షాద్ నగర్ తాలూకా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17న పెన్షనర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యే ఈ కార్యక్రమానికి ఏటీపీ బాలరాజు గౌడ్, సంఘం జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ తదితరులు హాజరు కానున్నారు. ఈ అవకాశాన్ని సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తాలూకా సంఘం అధ్యక్ష కార్యదర్శులు రామారావు, సురేష్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు.



## అమర్నాథ్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి అభినందన

**షాద్‌నగర్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో వెలిసిన అంబా భవాని మాత దేవాలయంలో అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ అమర్నాథ్ రెడ్డిని అభినందిచారు. డాబా రమేష్ గౌడ్ సత్యనారాయణ గౌడ్, కృష్ణారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పురుషోత్తం రెడ్డి జితేందర్ రెడ్డి అంజి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్‌లో నియమావళిని ఉల్లంఘించకండి

**కుల్కచర్ల డిసెంబరు 16, ప్రభాతవార్త:** నేడు జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పి స్నేహ మెహ్రా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రక్రియను కుల్కచర్ల ఎస్ రమేష్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సంర్భంగా ఆమె మాట్లాడుతూ..ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పోటి అభ్యర్థులు, కార్యకర్తలు, ప్రజలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికలు శాంతియుతంగా జరగాలని, ఎవ్వరూ బెదిరింపులు, బలవంతపు చర్యలు, గొడవలకు పాల్పడరాదని తెలిపారు.ఎదైనా సమస్యవచ్చినా వెంటనే 100కు కాల్ చేయాలని సూచించారు.



ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తున్న ఎస్పి స్నేహ మెహ్రా

## కన్హా శాంతివనంలోని చెరువులు, కుంటల వివరాలివ్వండి
### ఇరిగేషన్ శాఖను కోరిన మాజీ ఎమ్మెల్యే నర్సింలు

**షాద్‌నగర్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** నందిగామ మండలంలోని చేగూరు గ్రామ పరిధిలోని చెరువులు, కుంటలతో పాటుగా వాటర్ షెడ్ ద్వారా గతంలో చేసిన పనులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలపాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు సమాచార హక్కు చట్టం ప్రకారం షాద్ నగర్ నీటి పారుదల శాఖ అధికారులకు దరఖాస్తు చేశారు. కాకతీయుల కాలంలో ప్రజల తాగు, సాగు నీటి కోసం చెరువులు, కుంటలు తవ్వగా మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు హయాంలో ప్రత్యేకంగా నీరు మీరు కార్యక్రమం ద్వారా వాటర్ షెడ్ లను మంజూరు చేసి చెక్ డ్యామ్ లు, పాటు కాలువలను పునరుద్ధరించారని, జన్మభూమి కార్యక్రమం ద్వారా చెరువుల్లో పూడికతీత పనులు చేసి భూగర్భ జలాలు పెంచడం జరిగిందని ఈ కార్యక్రమాల్లో అప్పటి ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు సైతం పాల్గొన్నట్లు దరఖాస్తులో మాజీ ఎమ్మెల్యే బక్కని ప్రస్తావించారు. చెరువులు కుంటలు గల గ్రామంగా పేరు పొందిన చేగూరు గ్రామంలో ప్రస్తుతం పాటు కాలువలు, చెరువులు, కుంటల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందనీ పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం కన్హా శాంతివనంలోని భూముల వివరాలు సేకరించగా అందులో చెరువులు, కుంటలు ఉన్నట్లుగా స్పష్ట మవుతుందన్నారు. కన్హా శాంతివనం చుట్టూ ప్రహరీ గోడలు ఏర్పాటు చేయటంతో ప్రస్తుతం అక్కడ ఉన్న చెరువులు, కుంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా ఉన్నందున చేగూరు గ్రామంతో పాటు కన్హా శాంతివనంలోని చెరువులు, కుంటల వివరాలు ఇవ్వడంతో పాటు వాటి సంరక్షణకు చర్య తీసుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బక్కని

## నేడు రాష్ట్రపతి ఆగమనం
(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యఆరోగ్య అధికారికి కలెక్టర్ సూచించారు. రాష్ట్రపతి ఎయిర్‌పోర్టు నుంచి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంకు వెళ్లె దారిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండ రోడ్ల ఇబ్బందులు లేకుండ చూడాలని గుంతలు ఉన్నా పూడ్చివేయాలని రోడ్లు,భవనాల శాఖ అధికారికి ఆయన సూచించారు. రాష్ట్రపతి తిరిగి వెళ్లె వరకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండ చూడాలని, ముందస్తుగా జనరేటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచాలని ఫైర్ ఆఫీసర్ బాధ్యతాయుతంగ వ్యవరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, శామీర్‌పేట తహసీల్దార్ సంయుక్త, ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాస్‌మూర్తి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్, తూంకుంట మున్సిపల్ కమిషనర్ జ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనాభా దామాషా ప్రకారం వార్డుల విభజన
(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల నుంచి అభ్యంతరాలు వస్తున్నాయని, వాటిని అధికారులు పరిగణలోకి తీసుకోవాలని అభిప్రాయాలను గౌరవించాలని ఈ అంశంపై మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పక్షాన జిల్లా ఇన్‌చార్జి మంత్రి డి.శ్రీధర్‌బాబు, సిఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణణ్ లను అభ్యంతరాలను వ్యక్తం చేస్తు వినతిపత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఇవన్నీ గమనించి అభ్యంతరాల స్వీకరణ సమయాన్ని ప్రభుత్వం ఇప్పటికే పొడిగించిందని అన్నారు. గ్రేటర్ కౌన్సిల్ సమావేశంలోనూ కార్పోరేటర్లు, ప్రజాప్రతినిధులు సమగ్ర నివేధిక ఇవ్వాలని ఆయన కోరారు. సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని పూర్తిగ స్వాగతిస్తూ లోపాలను సవరించాలని ప్రజలు కోరుతున్నట్లు ఆయన తెలిపార. ప్రజాభిష్టం మేరకు పనిచేసే ప్రజాప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తుందని ఆయన అన్నారు.

## అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తా

**షాద్‌నగర్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికలో ఎమ్మెల్యే శంకర్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాలావత్ రమేష్ అఖండ విజయాన్ని సాధించడంతో నూతన సర్పంచ్ డిప్యూటీ సర్పంచ్ వార్డు సభ్యులను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వెంకట్ రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ రమేష్, డిప్యూటీ సర్పంచ్ నవీన్ కుమార్ రెడ్డి, వార్డు సభ్యులు అల్లే లింగం, బాదావత్ కిషన్, బాదావత్ విజయమ్మలను ఎమ్మెల్యే శంకర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాదావత్ సామ్య నాయక్, సొమ్ల నాయక్, అల్లే సత్యం, మాలావత్ నర్సింలు నాయక్, అల్లే నర్సింలు, సత్యం అన్న, బాదావత్ రవి నాయక్, బాదావత్ రాజు నాయక్, బాదావత్ అంబర్ సింగ్, అల్లే మల్లేష్ , జీవన్ కుమార్ రెడ్డి, కేతావత్ రాజు నాయక్, గోవింద్ నాయక్, గోపాల్ నాయక్, బాదావత్ రామలింగం,పాత్లావత్ చందూలాల్, బాదావత్ సోనూ స్వామి,మాలావత్ బద్రు,మాలావత్ రాజు, మాలావత్ అజయ్, మాలావత్ సూర్య యువకులు రాము, వెంకట్, భాస్కర్, గణేష్, కుమార్, శివ, మురళి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.



నూతన సర్పంచులు నాయకులతో ఎమ్మెల్యే శంకర్

## పనిచేయకున్నా పర్వాలేదు..నమ్మకద్రోహం చేయకండి
### మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్

**కోట్‌పల్లి, డిసెంబరు, 16, ప్రభాతవార్త;** బీఆర్ఎస్ పార్టీకి నమ్మక ద్రోహం చేసిన వారిని ప్రోత్స హించేది లేదని కోట్‌పల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు. మంగళవారం నాడు తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అదేశాల మేరకు కోట్‌పల్లి మండల కేంద్రంలో విలేకర్లు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామ పంచాయతీ రెండో విడుత ఎన్నికల్లో కోట్‌పల్లి గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి బలపరిచిన అభ్యర్థిగా ఉప్పరి స్వప్న మహేందర్, సర్పంచ్‌గా పోటీ చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా పార్టీలోనే ఉండి కొంత మంది ఇతర కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డికి వివరించడం జరిగిందన్నారు. పార్టీకి నమ్మకద్రోహం చేసిన వారిని ప్రోత్సహించేది లేదని చెప్పడం జరిగిందన్నారు. నమ్మక ద్రోహం చేసిన వాళ్లు ఇక్కడ పని చేయకున్నా పర్వాలేదు అక్కడ నిజాయితీగా పని చేయండి మళ్లీ గుంటనక్కలాగా ఇక్కడ గోడ మీద పిల్లలులాగా వ్యవహరించొద్దు వాళ్లు ఇతర పార్టీ నాయకులకు డబ్బులకు, మద్యానికి అమ్ముడుపోయి బీఆర్ఎస్ పార్టీ నుంచి నిలబడిన అభ్యర్థిపై అబద్ధ ప్రచారం చేస్తున్నారన్నారు. పార్టీలో గత 10, సంవత్సరాలు పదవులు, మరియు సంక్షేమ పథకాలు లబ్ధిపొంది, ఈరోజు పార్టీకే నమ్మకద్రోహం చేస్తున్న వ్యక్తులపై కఠినంగా వ్యవహరించండి అని హైకమాండ్ చెప్పడం జరిగిందన్నారు. మళ్లీ రాబోయే ఎన్నికల్లో ఈ గుంట నక్కలు మళ్లీ ప్రయత్నాలు మొదలు పెట్టాయని సమాచారం ఉందని అందుకని గ్రామ ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. వీళ్లు వారి సొంత లాభం కోసం ఎన్ని పార్టీలైన మారుతారు అన్ని ఇప్పుడు సర్పంచుగా ఎన్నుకోబడిన అభ్యర్థి దగ్గర నమ్మకంగా ఉండండి గ్రామ అభివృద్ధిని చేయండి మళ్లీ నమ్మకద్రోహం చేయకండి అని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ విన్నవించడం జరిగిందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, సీనియర్ నాయకులు తమ్మలి శ్రీనివాస్, స్వామి, రవిగౌడ్, అనిల్, నాగేష్, శివకుమార్, సంతు, రత్నయ్య, బిచ్చయ్య, సంజుకుమార్, ఎరవ్రల్లి, నర్సింలు,మసీయోద్దిన్, చంద్రశేఖర్, లక్ష్మప్ప, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు,



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్

## గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి
(మొదటి పేజీ తరువాయి)

మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటు వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషిచేయాలని అన్నారు. గ్రామాలలో మౌళిక వసతుల సదుపాయాలు, అభివృద్ధి కోసం ఎళ్ళవేళల తమ సహకారం ఉంటుందని అన్నారు. మహేందర్‌రెడ్డిని కలిసి శుబాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ కోఆప్షన్ సభ్యులు యండి.నసీర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, యండి గౌస్, విష్ణువర్ధన్‌రెడ్డి ఉన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిపై దాడి
(మొదటి పేజీ తరువాయి)

పాటుబిఆర్ఎస్ పార్టీ మద్దతుతో ముచ్చందర్‌రెడ్డి,కాంగ్రెస్‌పార్టీ మద్దతుతో కొత్తజంగయ్య సర్పంచ్ అభ్యర్థులుగా పోటి పడుతున్నారు. సోమవారం నాడు అర్ధరాత్రి సమయములో అర్జున్ రోడ్డుపై వెళ్ళుతుండగా గుర్తు తెలియని కొందరు అర్జున్‌పై కత్తులతో దాడి చేసి కడుపులో గాయపరిచారు.దింతో వెంటనే కుటింబికులు, గ్రామానికి చెందిన పర్గి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.కత్తిగాయాలు చిన్నవిగా ఉండటముతో ప్రాణాపాయం నుండి బయట పడ్డాడు.ఈ విషయంపై మంగళవారం నాడు దోమ పోలిసులకు ఫిర్యాదు చేసినట్లు బాదితుడు తెలిపాడు.

## అంబేడ్కర్ వర్సిటీలో అధ్యాపకులకు శిక్షణ ప్రారంభం

**జూబ్లీహిల్స్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** డా. బీ. ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యునివర్సిటి, సెంటర్ ఫర్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్, కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ అండ్ కామన్వెల్త్ ఎడ్యుకేషనల్ మీడియా సెంటర్ ఫర్ ఆసియా (సీఓఎల్‌సీఈఎంసీఏ) సహకారంతో ఉద్యోగ అవకాశాల కల్పన, మార్గదర్శకాలతో కోర్సుల అభివృద్ధి అనే అంశంపై మూడు రోజుల సదస్సు మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ఆచా ర్య పుష్ప చక్రపాణి మాట్లాడుతూ వర్క్‌షాప్ గ్రాడ్యుయేట్ ఎంప్లా యబిలిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా విశ్వవిద్యాలయంలో అభివృద్ధి చేసిన ఎంప్లాయబిలిటీ ఫ్రేమ్‌వర్క్‌లో ఒక భాగమని అన్నారు. ఎంప్లాయబిలిటీ ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేసి, దాని అమలు దిశగా ముందుకు సాగుతున్న విశ్వవిద్యాలయాల్లో అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం మొదటిది కావడం గర్వకారణం అన్నారు.

# డిఆర్‌సి కేంద్రాలను పరిశీలించిన ఎస్పి స్నేహా మెహ్రా



దోమలో ఎన్నికల కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పి

**దోమ, డిసెంబరు 16, ప్రభాతవార్త:**
దోమ మండలములో మూడవ విడత పంచాయతీ ఎన్నికల నేపధ్యములో మంగళవారం వికారాబాద్ జిల్లా ఎస్పి స్నేహామెహ్రా ఎన్నికల కేంద్రాలను పరిశీలించారు.
ఎన్నికల ఏర్పాట్లపై క్షుణ్ణంగా పరిశీలించి పోలీసు,పోలింగ్ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.గ్రామాలలో జరిగే ఎన్నికలు ప్రాంతీయ వ్యక్తులలో అలజడులు ఉంటాయని అందుకు పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండి భద్రతలను కట్టుదిట్టం చేయాలని పోలీసులను ఆదేశించారు.రవాణమార్గంలో బందోబస్తు ఏర్పాటుచేయాలని ఎన్నికల కేంద్రాలలో పటిష్టమైన పోలీస్‌పహారా చేయాలని అన్నారు.ఎన్నికల సామాగ్రి భద్రతపై నిఘా పెంచి అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎన్నికల కేంద్రాలలో ఎలాంటి అల్లర్లు జరిగిన వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమములో పర్గి డిఎస్పి శ్రీనివాస్,దోమ ఎస్ఐ వసంత్,కుల్కచర్ల.పూడూర్,పర్గి,ఎస్ఐలు పాల్గొన్నారు.

# పోలీస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపిన వైనం

**ఎపి సిఎం చంద్రబాబును చూసి సెల్యూట్ చేసిన ఇన్స్పెక్టర్**

**నందిగామ ,డిసెంబరు 16, ప్రభాతవార్త :** ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన తపోవనానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న సాయంత్రం నందిగామ ఇన్స్పెక్టర్ పి. ప్రసాద్ కలిశారు. ప్రపంచ



ఎపి సిఎం చంద్రబాబును చూసి సెల్యూట్ చేస్తున్న ఇన్స్పెక్టర్

ప్రఖ్యాతి గాంచిన హార్ట్ ఫుల్ నెస్ కన్హ శాంతి వనంలోకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశిస్తుండగా అక్కడే ఎదురుగా బందోబస్తులో ఉన్న ఇన్స్పెక్టర్ ప్రసాద్ సెల్యూట్ చేశారు. ప్రతిస్పందించిన పెద్దాయన నవ్వుతూ నమస్కరిస్తూ, ఇన్స్పెక్టర్‌కు షేక్ హ్యాండ్ఇచ్చి ముందుకు కదిలారు. ఈ అరుదైన గౌరవంతో పోలీస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# అత్యాధునిక అగ్రిటెక్ పుస్తకాల ఆవిష్కరణ

**అత్తాపూర్ డిసెంబరు16,ప్రభాతవార్త:** నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్,నార్మ్ ఎ-ఐడియా డాక్టర్ రవిశంకర్‌లు రచించిన మూడు పుస్తకాలను రాజేంద్రనగర్‌లోని నార్మ్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు శాస్త్రవేత్తలు మాట్లాడుతూ...అగ్రిడేటా అనలిటిక్స్ సెన్సార్‌ల నుండి స్మార్ట్ నిర్ణయాల వరకు - ఈ పుస్తకం పర్యావరణాన్ని పరిశీలించి కొలిచే సెన్సార్‌లతో ప్రారంభించి, పంట నిర్వహణ, సుస్థిరత మరియు లాభదాయకతను రూపొందించే స్మార్ట్ నిర్ణయాల వరకు విస్తరించి, వ్యవసాయడేటా అనలిటిక్స్ యొక్క పూర్తి నిరంతరాయంగా పాఠకులకు మార్గనిర్దేశం చేయడానికి రూపొందించబడిందని తెలిపారు.

2.వ్యవసాయంలో రిమోట్ సెన్సింగ్ మరియు జిఐఎస్ అప్లికేషన్స్ ఈ పుస్తకం రిమోట్ సెన్సింగ్ మరియు జిఐఎస్ అప్లికేషన్ల పూర్తి స్పెక్ట్రమ్ ద్వారా పాఠకులకు మార్గనిర్దేశం చేసేందుకు వాస్తవప్రపంచ కేస్ స్టడీలను అందిస్తుంది. ఇది స్పెక్ట్రల్ సూచికలు మరియు ఇమేజ్ వర్గీకరణ నుండి ప్రాదేశిక మోడలింగ్ మరియు ఖచ్చితత్వ వ్యవసాయ వర్క్‌ఫ్లోల వరకు అవసరమైన భావనలను కవర్ చేస్తుంది అదే సమయంలో అగ్రి జియోస్పేషియల్ టెక్నాలజీలో సవాళ్లు మరియు భవిష్యత్తు అవకాశాలను కూడా పరిష్కరిస్తుందన్నారు..

3.డ్రోన్ టెక్నాలజీ మరియు క్రాప్ మానిటరింగ్‌లో ఎఐ- ఈ పుస్తకం డ్రోన్ సిస్టమ్‌లు, వ్యవసాయంలో ఉపయోగించే సెన్సార్‌ల రకాలు మరియు సంక్లిష్ట ఇమేజ్ డేటాను అర్థం చేసుకునే ఎఐ అల్గారిథమ్‌లను వివరించారు. వాస్తవప్రపంచ కేస్ స్టడీస్, ఉత్తమ అభ్యాసాలు మరియు ఆచరణాత్మక వర్క్‌ఫ్లోల ద్వారా, డ్రోన్ నడిచే విశ్లేషణలు ఎలా మెరుగుపడుతున్నాయో ఇది వివరిస్తుందని తెలిపారు.ఈ పుస్తకాలు వ్యవసాయంలో ఎఐ డ్రోన్‌లు ఉపగ్రహ చిత్రాల అనువర్తనాలతో ప్రత్యేకమైనవి మరియు



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న శాస్త్రవేత్తలు

అత్యాధునికమైనవి. డాక్టర్ రవిశంకర్ సిడిఎఐఓ - అకాడెమిక్ అమెరికా, మరియు గ్రామ పాఠశాల-భారత్ మండి వ్యవస్థాపకుడు. అతను 130 దేశాలలో డేటా సైన్స్ సి ఎఐ-ఎంఎల్ కోసం అక్రిడిటేషన్ మరియు సర్టిఫికేషన్ ప్రమాణాలను రూపొందించడంలో ప్రపంచ ఆలోచనా నాయకుడు.డిఎస్‌సిఎ సి,ఎఆర్‌టిఐబిఎ ఆధ్వర్యంలో, డాక్టర్ రవి, డేటా సైంటిస్ట్, డేటా ఇంజనీర్ మరియు ఎఐ ఇంజనీర్ అనే మూడు స్ట్రీమ్‌లలో (సి రెండు స్థాయిలు) సవివరమైన బాడీ ఆఫ్ నాలెడ్జ్ (బుక్)ని అభివృద్ధి చేశారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులు, రైతులు మరియు ఎజి టెక్ స్టార్టప్ కమ్యూనిటీకి ఈ పుస్తకాలు చాలా సహాయకారిగా ఉంటాయని తెలిపారు. పుస్తకాలు 18 దేశాలలో ఆన్‌లైన్‌లో అమెజాన్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

# శివరాంపల్లి,ఉప్పర్‌పల్లిలను ఒకే డివిజన్‌లో ఉంచాలి

**-రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్**

**అత్తాపూర్, డిసెంబరు 16,ప్రభాతవార్త :** ప్రభుత్వం జిహెచ్ఎంసిలో చేపట్టిన డి లిమిటేషన్‌తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం జిహెచ ఎంసిలో జరిగిన సమావేశంలో రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ మాట్లాడుతూ ...రాజేంద్రనగర్ డివిజన్ ఆరంఘర్ చౌరస్తా నుండి బాపుఘట్ చౌరస్తా వరకు ఉండేందని



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ అర్చన జయప్రకాష్

ఇప్పుడు డి లిమిటేషన్‌లో భాగంగా శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ డివిజన్‌లో కలపడం జరిగిందని శివరాంపల్లిలో 15 వేల ఓటర్లు ఉన్నారని ఇప్పుడు సులేమాన్ నగర్‌లో కలపడం సమజసం కాదని అదేవిధంగా ఉప్పర్‌పల్లి పాత కోర్టు ప్రాంతాన్ని కూడా హైదర్‌గూడ డివిజన్‌లో వీలనం చేశారని అక్కడ కూడా 6 వేల మంది ఓటర్లు ఉన్నారని ఇది ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు.నా హయాంలో రాజేంద్రనగర్ డివి జన్‌ను ఎంతో అభివృద్ధి చేశానని రూ.70 కోట్ల పనులు చేయడం జరి గిందని ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు,ప్రజల అభిప్రాయాలు లేకుండా ఎలా డి లిమిటేషన్ చేస్తారని ప్రజా భిప్రాయాల తర్వాతనే డిలిమిటేషన్‌ను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.



కొత్తగా వైన్ షాపు ఏర్పాటు చేయవద్దంటూ దరఖాస్తు అందజేస్తున్న మహిళలు.

## శ్యాంలాల్‌లో కొత్త వైన్‌షాపును ఏర్పాటు చేయొద్దు సిఎం ప్రజావాణీలో ఫిర్యాదు

**బేగంపేట డిశంబరు 16,ప్రభాతవార్త**
బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్‌లో ఇటీవల కొత్తగా మంజూరైన మద్యం దుకణాన్ని ఏర్పాటు చేయొద్దంటూ పెద్ద సంఖ్యలో మహిళలు బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ నుంచి బయలు దేరి మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌కు తరలి వచ్చారు.కొత్త మద్యం షాపు ఏర్పాటు చేస్తే తాము బస్తీ నుంచి రాకపోకలు సాగించడం తీవ్ర కష్టంగా మారుతుందని ,మహిళలు,చిన్నారుల రక్షణను దృష్టిలో ఉంచుకొని కొత్త మద్యం షాపు ఏర్పాటు ను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలంటూ సీఎం ప్రజావాణీ ఇంచార్జి.రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి,స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవరాజన్‌లను అందజేసారు.తమ బస్తీకి వెళ్లే రోడ్డు చాలా ఇరుకుగా ఉంటుందని,నివాసాల మధ్యలో మద్యం షాపు ఏర్పాటు చేయొద్దని వారు విజ్ఞప్తి చేసారు.స్పందించిన చిన్నారెడ్డి నాంపల్లిలోని ఎక్సైజ్ కమీషనర్‌కు ఈ విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించారు.

## దోమల సమస్యను పరిష్కరించాలని డిసికి వినతి

**నార్సింగి, డిసెంబరు 16 ప్రభాతవార్త :** మణికొండ సర్కిల్ పరిధిలోని నెక్‌నాంపూర్ పరిసరాలలో దోమల బెడద తీవ్రరూపం దాల్చిందని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిటిజెన్స్ కౌన్సిల్ ప్రతినిధులు డిసికి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా సిటిజెన్స్ కౌన్సిల్ అధ్యక్షులు ఉపేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంభాగ్ చెరువులో మురికినీరు నిల్వ ఉండడం వలన దానిలో విపరీతంగా దోమలు వృద్ధి చెంది పరిసర ప్రాంతాలలోని ప్రజలను అనారోగ్యంపాలు చేస్తున్నాయన్నారు. నీటిలో దోమల లార్వాలను నాశనం చేసే మందులు పిచికారి చేయకపోవడం వలన లక్షల సంఖ్యలో దోమలు వృద్ధి చెంది ప్రజలను కాటు వేస్తున్నా యన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని డిసిని కోరామన్నారు. ఇందుకు స్పందించిన మణికొండ డిసి మాట్లాడుతూ శేరిలింగంపల్లి జోన్ నుంచి అదనప్పు యంత్రాలను తీసుకు వచ్చి చెరువులో దోమల లార్వాలను నాశనం చేసే మందులు పిచికారి చేసేందుకుడ్రోన్



ఇబ్రహీంభాగ్ చెరువు పరిసరాల్లో దోమల సమస్యను తొలగించాలని మణికొండ డిసికి వినతిపత్రం ఇస్తున్న సిటిజన్స్ కౌన్సిల్ ప్రతినిధులు

స్ప్రేయింగ్ టెండర్లు పిలిచామన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీఠ వేస్తున్నామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రాజ్‌కుమార్, ధన్‌రాజ్, నరేందర్, కిరణ్, జయరాజ్, మల్లేష్, ప్రవీణ్, సుమనళిని, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేస్తున్న శైలజా రెడ్డి

**కంటోన్మెంట్,డిసెంబరు 16 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధి చెంది సమాజాభివృద్ధికి పాటుపడాలని ప్రముఖ సామాజిక వేత్త వై.శైలజా రెడ్డి తెలిపారు. శైలజా అర్యన్ పౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పికెట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టేషనరీ, స్కూల్ బ్యాగ్‌లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన పీస్‌పోల్‌ను శైలజా రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ సోదర బావంతో కలిసి ఉంటూ శాంతి బావనను జీవితాల్లో సమాజ వ్యాప్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఆచార్య వెంకట్, కార్యదర్శి చంద్రశేఖర్,సుబ్బరాజ్, కాంచన్ తదితరులు పాల్గొన్నారు.

## బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు

**యూసుఫ్‌గూడ, డిసెంబరు16, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో



చేరుతున్నారని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. గాయిత్రినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద్‌నగర్ కాలనీలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరింటి మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాదాపు వంద మంది వరకు యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండేళ్ల పాలన పేద ప్రజలకు వరంగా మారిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, సన్నబియ్యం, పథకాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. వివేకానంద్‌నగర్ కాలనీ సంబంధించిన కమ్యూనిటీ హాల్‌ను కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, నరసింహ యాదవ్, విఠల్‌రెడ్డి, కనకయ్య ముదిరాజ్, రేష్మా, రవి ముదిరాజ్, సుంకన్న, రంగారావు, రఘుపతిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఆదినారాయణ, సతీష్‌రెడ్డి, బొంతు రవి తదితరులు పాల్గొన్నారు.

# ధనుర్మాస పూజలు ప్రారంభం



ధనుర్మాసం ప్రాముఖ్యతపై వివరిస్తున్న ధర్మకర్త పవనాచార్యులు

**ఘట్‌కేసర్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేతమన్నారు రంగనాయకస్వామి దేవాలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయంలో ఉత్సవాల సందర్భంగా భక్తుల కోసం వంశపారంపర్య ధర్మకర్తలు తగిన ఏర్పాట్లు చేశారు. ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య ధనుర్మాస పూజలు ప్రారంభం అయ్యాయి. మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు పెరుమాళ్ల సన్నిధిలో ప్రథమ పాశుర విన్నపం జగద్గురు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి అనుగ్రహ బాషణం జరిగింది. ధర్మకర్త పవనాఆచార్యులు ధనుర్మాస ప్రాముఖ్యత, స్వామి, అమ్మవారిని కొలిచే విధానం, ధనుర్మాసదీక్ష ఫలితం, తిరుప్పావై పారాయణంపై మొదటి రోజు ప్రాధాన్యతను వివరించారు. ఉత్తర శ్రీవిల్లి పుత్తూరుగా పేరుగాంచిన గోదారంగమన్నార్‌నాయకస్వామి ఆలయం గరుడాద్రిక్షేత్రంగా ప్రసద్ధిగాంచడంతో ధనుర్మాసంలో వైష్ణవులు ఈఆలయానికి ఎక్కువగా వస్తుంటారు. ఆలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవాలను ప్రారంభించడంతో ఎదులాబాద్ వాసులు బుధవారం నుంచి తెల్లవారు జామునే ఆలయానికి వచ్చి ప్రదక్షణ చేసి స్వామి, అమ్మవారిని పూజించ నున్నారు.

## 18న ఆలయ వార్షికోత్సవం..విశ్వశాంతియాగం

**ఘట్‌కేసర్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** జిహెచ్ఎంసీ పరిధి ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి దేవాలయంలో ఈనెల జరిగే 13వ విశ్వశాంతియజ్ఞం, ఆలయ వార్షికోత్సవ వేడుకలకు ఆలయ ధర్మకర్తలు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ యజ్ఞ నిర్వహణకర్త కంట్లం గౌరీశంకర్ ఆధ్వర్యంలో మాజీ ప్రజాప్రతినిధులను, దాతలను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ ఆవరణలో గురువారం మాసశివరాత్రి సందర్భంగా విశ్వశాంతి యజ్ఞం, వార్షికోత్సవం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. లోకకళ్యాణార్థం ఇక్కడ ప్రతినెలా విశ్వశాంతియాగము నిర్వహిస్తున్నామని గురువారం మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కల్పన దంపతులు యజ్ఞంలో పాల్గొంటారని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో 21 అడుగుల ఎత్తైన శ్రీవీరహనుమాన్ నల్లరాయి విగ్రహం ఈనెల 30న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ఠాపన చేయనున్నామని తెలిపారు. విశ్వశాంతియాగం రోజు కొండల విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ధర్మకర్త కంట్లం శ్రీశైలం కోరారు.



అయ్యప్ప సన్నిధానానికి విరాళం అందజేస్తున్న ఆకుల జ్ఞానేశ్వర్

## సాయం అందించే భాగ్యం కలగడం నా పూర్వజన్మ సుకృతం

**అయ్యప్ప సన్నిధాన భవన నిర్మాణం కోసం రంగాపూర్ ఆకుల జ్ఞానేశ్వర్ రూ.1,11,111 విరాళం**

**నందిగామ ,డిసెంబరు 16, ప్రభాతవార్త :** నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప సన్నిధాన భవన నిర్మాణం కోసం మంగళవారం రంగాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల జ్ఞానేశ్వర్ రూ.111111 లను సన్నిధాన కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. మహిమాన్విత శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధాన నిర్మాణానికి ఉడత భక్తిగా సాయం అందించే భాగ్యం కలగడం తనకు పూర్వజన్మ సుకృతమన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులపై ఉండేలా దీవించమని అయ్యప్ప సన్నిధాన కమిటీ సభ్యులు అయ్యప్పని వేడుకున్నారు.



నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

## అయ్యప్ప దేవాలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**నందిగామ ,డిసెంబరు 16, ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రంలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం నందిగామ సర్పంచ్‌గా గెలిచిన కొమ్ము కృష్ణ పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కొమ్ము కృష్ణ స్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత జిల్లెల్ల బాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ఏఎంసీ డైరెక్టర్ సి నర్సింలు, పిట్టల రాములు, నరేందర్ రెడ్డి, కొమ్ము సరిత, , కొత్తగా గెలిచిన వార్డు సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దైవ మార్గంలో సనాతన ధర్మం

**- అయ్యప్ప స్వాములకు అన్నదానం**

**కొత్తూర్, డిసెంబరు 16, ప్రభాతవార్త :**
మహాభాగ్యందైవ మార్గంలో సనాతన ధర్మాన్ని పాటించేది కేవలం భక్తి భావనతోనేనని కొత్తూరు మాజీ ఉపసర్పంచ్ తాండ్ర శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలోని శ్రీశివ మారుతి దేవాలయంలో కొత్తూరు అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాత కార్య క్రమంలో మంగళవారం మాజీ ఉప సర్పంచ్ తాండ్ర శ్రీనివాస్ రెడ్డి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 41 రోజులపాటు కఠిన దీక్షతో అయ్యప్ప స్వామిని నిష్టగా కొలుస్తారు అలాంటి స్వాములకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేయడం మహాభాగ్యంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఇట్టి మందిరంలో అయ్యప్ప సేవ సమితివారు ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది .ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీరికి అయ్యప్ప సేవా సమితి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ



స్వాములకు అన్నం వడ్డిస్తున్న తాండ్ర శ్రీనివాస్ రెడ్డి

కార్యక్రమంలో కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, దాసరి నరసింహ, గోపి, ఆంజనేయులు, నరసింహ గౌడ్, ఎయిర్టెల్ మల్లేష్, వడ్ల విట్టల్ చారి, కిషోర్, శేఖర్ గౌడ్, ఎలక్ట్రీషన్ బాలు గౌడ్, జవాజి వంశీ గౌడ్, బైండ్ల శ్రీకాంత్ స్వామి, పెండ్యాల అరుణ్, చరణ్, నాయకులు గోవింద్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కృష్ణయ్య, గణేష్ గౌడ్, కమ్మరి యాదగిరి చారి, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మాదారం ఉమేష్ గౌడ్, లక్ష్మణ్, కొండారెడ్డి సాయి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో ధనుర్మాస పూజలు ప్రారంభం

**కొడంగల్,డిసెంబరు16 ప్రభాతవార్త**
పేదల పెన్నిధిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహలక్ష్మి వేంకటేశ్వర దేవాలయంలో ధనుర్మాస పూజలు ప్రారంభమైయ్యాఇ.తిరుమల తిరుపతి దేవాలయంలో మాదిగానే వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయంలో ధనుర్మాస పూజలు ప్రారంభమైయ్యాయి.శ్రీవేంకటేశ్వర స్వామి మాసోత్సవాల్లో ధనుర్మాసం అత్యంత ముఖ్యమైనది. ఈ రోజు మధ్యాహ్నం 1:23 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభమైనట్లు శ్రీధరూరి శ్రీనివాసాచార్యులు తెలిపారు.ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష కైంకయర్యాలు ,సుప్రభాతం,తోమాల సేవ,అర్చన,గంటా నిర్వహించారు.శ్రీమాన్ ధరూరీ శ్రీనివాస చార్యులచే తిరుప్పావై ప్రవచనం భక్తులకీ అనుగ్రహ బాషణం చేశారు.నేటి నుండి జనవరి 14 వరకు ఆలయంలో ప్రతిరోజు వేకువజామున ధనుర్మాస పూజలతో పాటు తిరుప్పావై పారాయణం ప్రవచనాలు అందిండచం జరుగుతుందన్నారు.



ధనుర్మాస పూజల్లో భాగంగా ఆలయలంలో తిరుప్పావై పారాయణం ప్రవచనాలు

# చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు

**చిక్కడపల్లి డిసెంబర్ 16 (ప్రభాతవార్త ) :** చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాసోత్సవాలు ఆలయం వ్యవస్థాపక వంశీయులు జి. రాజేంద్రనాథ్ గౌడ్ కుమారుడు జి.శ్రీనాథ్ గౌడ్, అసిస్టెంట్ కమీషనర్, ఈఓ కె.రామాంజనేయులు నిర్వహణలో అంగరంగ వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం ప్రారంభం అయిన ఉత్సవాలు 2026 జనవరి 14 వ తేదీ వరకు వరకు జరుగుతాయి. 16 న ధనుర్మాసం ప్రారంభం అవుతుందని, 25 వ తేదీ నుండి 29 వ తేదీ వరకు పహల్ పత్తు ఉత్సవాలు సందర్భంగా 5 రోజుల పాటుసాయంత్రం ఆరు గంటలకు దేవాలయం ద్వారా బంధనం ఉంటుందని, 30 న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం ఐదు గంటల నుండి భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనం ఉంటుందన్నారు. 2026 జనవరి 3 న రాత్రి ఏడు గంటలకు నమ్మాళ్వార్ పరమ పదోత్సవం, 11 న కూడారై ఉత్సవం ఉంటుందని, 14 న భోగి పండుగ సందర్భంగా గోదా సమేత రంగనాథ స్వామి కళ్యాణం ఉంటుందని వివరించారు. 15 న మకర సంక్రాంతి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తరాయణ పుణ్యకాలం, 16 న కనుమ పండుగ ను పురస్కరించుకుని 11 గంటలకు గోదా అమ్మవారి కరినోము ఉత్సవం ఉంటుందని, భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొని స్వామివారి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# విద్యార్థులు పుస్తకప్రియులకు సారస్వత పరిషత్తు గ్రంథాలయ ఉచితప్రవేశం

**నాంపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త :** అనేక దశాబ్దాలుగా వివిధ అంశాలకు సంబంధించి సేకరించి భద్రపరిచిన అద్వితీయ అపురూప గ్రంథాలను విద్యార్థులు, ఔత్సాహిక పుస్తక ప్రియులు చదువుకోవడానికి, విషయ సేకరణకు తమ గ్రంథాలయంలో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు బొగ్గులకుంట, తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు తెలిపింది. 1943వ సంవత్సరం మే 26న ప్రారంభమైన ఆంధ్ర సారస్వత పరిషత్తులో వివిధ దశల్లో సేకరించిన గ్రంథాలు, పలువురు ప్రముఖులు బహూకరించిన గ్రంథాలు అందుబాటులో ఉన్నాయని పరిషత్తు పేర్కొంది. ప్రాచీన, ఆధునిక కావ్యాలు, శతకాలు, ద్విపదలు, ఖండకావ్యాలు, కీర్తనలు, యక్షగానాలు, బాలసాహిత్యం, హరికథలు, బుర్రకథలు, గేయకావ్యాలు, వచన కవితా సంపుటాలు, నిఘంటువులు, పదకోశాలు, విజ్ఞాన సర్వస్వాలు, జానపద సాహిత్యం మొదలైన ప్రక్రియల్లో అరుదైన గ్రంథాలు అందుబాటులో ఉన్నాయని పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య మంగళవారం తెలిపారు. ప్రపంచ దేశాల చరిత్రలు, సాహితీ ప్రముఖుల జీవిత చరిత్రలు, కవిరచయితల ఆత్మకథలు, కథానికలు, నవలలు, నాటకాలు, ఛందో అలంకార శాస్త్ర గ్రంథాలు, ప్రత్యేకించి మహాభారత, భాగవత, రామాయణాలు, కావ్యాలు, ప్రబంధాలు, విమర్శ పరిశోధన, సిద్ధాంత వ్యాస గ్రంథాలు, మత, దార్శనిక గ్రంథాలు గ్రంథాలయంలో ఉన్నాయని చెన్నయ్య వివరించారు. తెలుగు మాత్రమే కాకుండా హిందీ, తమిళ, ఆంగ్లం, సంస్కృతం మొదలైన ఇతర భాషల గ్రంథాలు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతీరోజూ ఉదయం 10గంటల నుండి రాత్రి 7గంటల వరకు గ్రంథాలయం తెరచి ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



క్లాసిక్ గార్డెన్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బాలంరాయి అన్నా నగర్ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం క్లాసిక్ గార్డెన్‌లో నిర్వహించిన 35వ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నారు.